

# నవభూమి హైదరాబాద్

02 ఏప్రిల్,2025 బుధవారం | పేజీలు:11

www.epaper.navabhoomi.in


# యూనివర్సిటీలో ఇంచు భూమిని కూడా ముట్టుకోం

- ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై అబద్ధాల మీద బతుకుతున్న కొన్ని రాజకీయ పార్టీలు ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని యూనివర్సిటీ నుంచి గుంచుకున్నట్లు ప్రచారం జరుగుతోందని.. వాస్తవాలు ప్రజలకు తెలియాలని మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

2004లో 400ఎకరాలను ఐఎంజీ భారత్‌కు అప్పటి ప్రభుత్వం అప్పగించిందని మల్లు భట్టి విక్రమార్క గుర్తుచేశారు. దానికి బదులుగా అప్పటి ప్రభుత్వం గోపన్‌పల్లిలోని 397 ఎకరాలు యూనివర్సిటీకి ఇచ్చిందని గుర్తుచేశారు. బిల్లీ రావుకు చెందిన ఐఎంజీ భారత్ అనే ఫ్రాడ్ కంపెనీకి ఇచ్చిన భూ ఒప్పందాన్ని



2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. ఆ సంస్థ కోర్టుకు వెళ్లగా.. ప్రజల ఆస్తి ప్రజలకే ఉండాలని ప్రభుత్వం పోరాటం చేసిందని తెలిపారు. రేవంత్ ప్రభుత్వం కొట్లాడి కేసు గెలిచిందని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.

ఆ విలువైన భూమిని కాపాడామని మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆ భూమిని రెవెన్యూ విభాగానికి, టీజీఐఐసీకి అప్పగించామని..దీన్ని ఎవరైనా అభినందించాలని తెలిపారు. అక్కడకు అంతర్జాతీయ సంస్థలు తెచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఇందులో ప్రభుత్వ స్వార్థం ఏమి లేదని చెప్పారు. కొంత మంది రాజకీయ కుట్రతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీలో ఇంచు భూమిని కూడా తాము ముట్టుకోమని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆ యూనివర్సిటీతో తమకు కూడా అనుబంధం ఉందని గుర్తుచేశారు. 400ఎకరాలను కాపాడి తాము ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. కొంతమంది వ్యక్తుల కోసం ఆస్తిని తాకట్టు పెట్టమని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై రెండు ప్రతిపక్ష పార్టీల నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. అబద్ధాలను నిజాలుగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. ఫెవికాల్ బంధం ఉన్న ఆ రెండు పార్టీలకు అక్కడ హై రైజ్ భవనాలు కడితే పర్యావరణం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఆనాడు ప్రభుత్వ పెద్దలు ఆ భూమిని కొట్టేయాలని చూశారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.



తాము కొట్లాడి ప్రభుత్వ స్వాధీనం చేస్తే జీర్ణించుకోలేకపోతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. అటవీ ప్రాణులకు అక్కడ నష్టం జరిగిందా.. ప్రత్యేక కమిటీ వేసి విచారణ జరిపిద్దామని సవాల్ విసిరారు. హరగోపాల్, నరసింహా రెడ్డి వంటి ప్రొఫెసర్లు, పర్యావరణ వేత్తలు అక్కడి పరిస్థితి తమకు వివరించారని గుర్తుచేశారు. హెచ్‌సీయూ భూమి ఇంచు తగ్గకుండా దానికే టైటిల్ ఇవ్వాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. విద్యార్థుల ముసుగులో కొందరు అరాచకం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం ఉపేక్షించదని హెచ్చరించారు. హెచ్‌సీయూ ఏర్పాటు చేసింది ఇందిరాగాంధీ హయాంలోనేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేశారు.

కంచె గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ భూములపై బీజేపీ, బీఆర్‌ఎస్ నేతలు అపోహలు సృష్టిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. సర్వే నంబర్ 25లోని 400ఎకరాల భూమి రెండు దశాబ్దాలుగా న్యాయ పోరాటంలో ఉందని తెలిపారు. హెచ్‌సీయూ నుంచి ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదని స్పష్టం చేశారు. కొన్ని పార్టీలతో సంబంధాలు ఉన్న సంఘాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు.

తాము పని చేయకుండా వారు అడ్డు తగులుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. రిజిస్ట్రార్‌తో తాము సంప్రదింపులు కూడా చేశామని గుర్తుచేశారు. రెండు రోజులుగా కొన్ని పార్టీల నేతలు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సహజసిద్ధ



రాతి నిర్మాణాలు, పీకాక్ లేక్, లేక్‌లను కాపాడుకుంటూనే రేవంత్ ప్రభుత్వం ముందుకెళ్తుందని చెప్పారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలు ప్రభుత్వ భూమి అని తేల్చిచెప్పారు. న్యాయ పోరాటం చేసి ఆ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువచ్చామని.. దీన్ని అడ్డుకోవాలని కొందరు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్‌ఎస్ ఈ విషయాన్ని రాజకీయ కోణంలో చూడటం మానుకోవాలని హితవు పలికారు. విద్యార్థులు పార్టీల ప్రేరేపణకు దూరంగా ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.



## ఆక్రమణను అడ్డుకోండి

**న్యూఢిల్లీ-నవభూమి:** బీజేపీ తెలంగాణ ఎంపీలు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్,కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌కి హెచ్‌సీయూ భూముల ఆక్రమణను అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. భూముల్లో ఔషధ మొక్కలు, పక్షులు, ఇతర జీవరాశులు ఉంటాయన్నారు.

## ఈ ఒక్క పోటో వంద ప్రశ్నలకు సమాధానం

ఈ ఫోటోతో ప్రభుత్వం వెనక్కి తగ్గినా ఆశ్చర్యం లేదు!

జాతీయ పక్షి! రాష్ట్ర జంతువు!! ఆహాకారాల ఫోటో!!!

జాతీయ స్థాయి ఉద్యమానికి రూపుదాల్చేనా?

వైరల్ అవుతున్న ఈ ఫోటోతో డ్యామేజ్ ఏర్పడేనా ప్రభుత్వ ఇమేజ్‌కి?

ప్రభుత్వం వెనక్కు తగ్గి హీరోనా! ముందుకెళ్ళి జీరోనా!!

**తుమ్మలపల్లి ప్రసాద్ - సీనియర్ జర్నలిస్ట్**



# మేడ్చల్‌లో ప్రభుత్వ భూములు హాంఫట్

- శ్రీరంగవరంలో జనప్రియ గుండ్ల పోచంపల్లిలో ఉర్జితపై ఆరోపణలు
- కబ్జాకు గురైనా భూములపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్
- నిద్రమత్తులో రెవెన్యూ అధికారులు



**మేడ్చల్ - ఏప్రిల్ 1:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లాలోని ప్రభుత్వ భూములు హాంఫట్ కనుమరుగై పోతున్నాయి .జనప్రియ, ఉర్జిత కన్స్ట్రక్షన్ సంస్థలపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. శ్రీరంగవరంలో జనప్రియ ఆలయ భూములతో పాటు ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లఆరోపణలువినిపిస్తున్నాయి తాజాగా గుండ్ల పోచంపల్లి లో ఉర్జిత కన్స్ట్రక్షన్ సంస్థ ప్రభుత్వ స్థలంలో ప్రహరి గోడనిర్మిస్తున్నట్లు ఆరోపణలు గుప్పు మంటున్నాయి.గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో ఉర్జిత కన్స్ట్రక్షన్ సంస్థ భవన నిర్మాణాలను చేపడుతుంది. ఇందులో 136 సర్వే నెంబర్ లో 23 గుంటల ప్రభుత్వ స్థలం ఉంది. అయితే ఉర్జిత సంస్థ యజమానులు భవన నిర్మాణాల కోసం ప్రహరీ గోడ ను నిర్మిస్తుంది. అయితే ఈ ప్రహరీ గోడ ను సర్వేనెంబర్ 136 లో ఐదు గుంటల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మిస్తున్నారు అంటూ ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో సమగ్ర విచారణ జరిపితే అసలు విషయం బయటకు వస్తుందని, ఈ విషయంలో రెవెన్యూ అధికారులు స్పందించి 136 సర్వే నెంబర్లు సర్వే





నిర్వహించి హద్దులు పెట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. శ్రీరంగవరంలో.మేడ్చల్ మండలం శ్రీరంగాపురం లో 218 సర్వే నెంబర్ లో జనప్రియ ఆలయ భూములతో పాటు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిందని ఆరోపణలు ఉన్నాయి. 218 సర్వే నెంబర్ లోని సీతారాము ల ఆలయానికి సంబంధించిన ఎకరం 20 గుంటలు ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు గుప్పు మంటున్నాయి. ఈ విషయాన్ని గ్రామస్తులు రెవెన్యూ అధికారుల దృష్టికి సైతం తీసుకెళ్లారు. 218 సర్వే నెంబర్ లో సర్వే నిర్వహించి హద్దులు పెట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇదేవిధంగా జనప్రియ వెంచర్ లో 218 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ భూమి కబ్జా కు గురైందని వచ్చిన ఆరోపణల పై సర్వే చేసి ఇది ప్రభుత్వ భూమి అంటూ బోర్డును పాతిన రెవెన్యూ అధికారులు హద్దులు పెట్టడం మరిచారు. ప్రభుత్వ స్థలం అని గుర్తించిన రెవెన్యూ అధికారులు హద్దులు పెట్టడానికి ఏంటి ఇబ్బందులు అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే జనప్రియ ప్రభుత్వ స్థలం చుట్టూ సైతం కాంపౌండ్‌ను నిర్మించుకుంది. హద్దులు నిర్ణయించకపోతే పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చే అవకాశం ఉందని రెవెన్యూ అధికారులు ఈ విషయంలో స్పందించి హద్దులు పెట్టాలని శ్రీరంగవరం ప్రజలు డిమాండ్ చేస్తున్నారు


తెలంగాణ ఉద్యమంలో వార్తలు రాసిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలి 4




# సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 1: (నవభూమి ప్రతినిధి)** సిఎం రేవంత్ రెడ్డి ఉత్తమ కుమార్ రెడ్డి కి , కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లాల్ మహమ్మద్, మహేష్ గౌడ్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు రెహనా బేగం,చిత్తారమ్మ దేవి నగర్ వెంకటరామిరెడ్డి, సుందరయ్య కాలనీ ప్రెసిడెంట్ కొండల్ , జనరల్ సెక్రెటరీ కిషోర్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం పర్చుకోవాలి




**కుత్బుల్లాపూర్ - మార్చి 1: (నవభూమి ప్రతినిధి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ను , ప్రభుత్వం ఈనెల ఏప్రిల్ 14వ తారీకు వరకు పొడిగించడం జరిగింది, కావున ఈ పథకానికి అర్హులైన వారందరూ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో అప్లై చేసుకోవచ్చును, ఆ ఆన్లైన్ ఫామ్ ను మున్సిపల్ ఆఫీస్ హెల్ప్ డెస్క్ లో సబ్మిట్ చేయగలరు, ఇంకా ఎవరైనా ఆన్లైన్లో చేసుకోలేని వారు మున్సిపల్ ఆఫీసు నందు రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను ఏర్పరిచినారు, ఇక్కడికి వచ్చి మాన్యువల్ దరఖాస్తు అప్లికేషన్ ఫామ్ నింపి సబ్మిట్ చేయవచ్చును, ఈ పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరూసదవకాశాన్నివినియోగించుకోగలరని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్ . వెంకటేశ్వర నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు

# కార్మికుల తలరాతలు మార్చిన బాబా సాహెబ్ అంబేద్కర్

### సికింద్రాబాద్ రాణిగంజ్ డిపోలో

### 197 వారం జ్ఞానమాల



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి , ఏప్రిల్ 1:** భారతరత్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతదేశం కార్మికుల తలరాతను మార్చినటువంటి మహానాయకుడు మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆర్టీసీ బహుజన కార్మిక నాయకుడు సుద్దాల సురేష్ తెలిపారు. రాణిగంజ్ డిపోలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి బహుజనులు ఏకమై జ్ఞాన మాల వేయడం జరిగింది. ఇది 197వ వారం జ్ఞానమాలను కార్మికులతో కలిసి వేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 1942 లోనే వైస్రాయ్ కౌన్సిల్లో కార్మిక శాఖ మంత్రిగా పనిచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కార్మికుల తలరాతలు మార్చి హక్కులు కనిపించిన మహానుభావుడని సుద్దాల సురేష్ కొనియాడారు

# విద్యార్థి పరిషత్ నేతల అరెస్టు అక్రమం

- నియంతలా వ్యవహరిస్తే కేసీఆర్‌కి పట్టిన గతే పడుతుంది
- రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి
- ప్రజా పాలన అంటే ప్రభుత్వ భూములను అమ్మడమా?
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్
- సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని నిలిపివేయాలి
- గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 1:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను పరిరక్షించేందుకు పోరాడుతున్న విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేత, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన కొనసాగిస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థి సంఘాలకు సంఘీభావం తెలపడానికి బయలుదేరిన బిజెపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, బీజేవైయం నాయ కులు, ప్రజా ప్రతినిధులకు సంఘీ భావం తెలపడానికి వెళ్లకుండా అడ్డుకొని హౌస్ అరెస్ట్ చేయడం దుశ్చర్య అని అన్నారు. రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని గోపనపల్లిలో వారి నివాసాలలో పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల అమ్మకాలను అడ్డుకున్న విద్యార్థులను ఉగాది పండగ రోజున అక్రమంగా నిర్బంధించడం కాంగ్రెస్ అరాచక పాలనకు అద్దం పడుతున్నదని ధ్వజమెత్తారు. ప్రజాస్వామిక విలువలకు తూట్లు పొడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిజస్వరూపం బట్టబయలైందని, అరెస్టు చేసిన యూనివర్సిటీ విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థులు, యూనివర్సిటీ భూముల పైన రాజకీయం చేస్తున్నదని, వందలాది బుల్డోజర్లను పెట్టి అక్కడున్న చెట్లను కూల్చి వేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ బోర్డు సభ్యుడు పోరెడ్డి బుచ్చిరెడ్డి, బిజెపి నాయకులు వరప్రసాద్, మారం వెంకట్, గొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి, జితేందర్, సురేష్, మల్లేష్, మహేష్, అభిషేక్, సాయి మురళి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో చలివేంద్రం ప్రారంభం

- ముఖ్యఅతిథిగా హాజరైన పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ
- ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపు
- చైతన్య నగర్ వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే అరికెపూడి




**కూకట్‌పల్లి, ఏప్రిల్ 01, నవభూమి ప్రతినిధి :** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సుమిత్ర నగర్ లో చైతన్య నగర్ వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని, దీన్ని ప్రారంభించారు. అనంతరం, కాలనీ వాసులకు మరియు బాటసారులకు చల్లని మజ్జిగను అందజేశారు. ఈ సందర్భంగా %ూూజ% చైర్మన్ గాంధీ గారు మాట్లాడుతూ..వేసవి కాలంలో చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయమని, రోజురోజుకూ పెరిగిపోతున్న ఎండల కారణంగా ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా బాటసారులు, వాహనదారులకు ఇది తాగునీటి సదుపాయాన్ని కల్పించుతుందని తెలిపారు. అన్ని దానాల కంటే నీటి దానం మహాదానం అని, సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన చైతన్య నగర్ వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంజీవ్ రెడ్డి, గణేష్ ముదిరాజ్, నాయి నేనీ చంద్రకాంత్ రావు, రాజు యాదవ్, హరినాథ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం, చంద్రమోహన్ సాగర్, ఎర్రలక్ష్మయ్య, నర్సయ్య, లింగయ్య, నరేష్, బాలరాజు, నర్సింహ చారి, వేణు, కృష్ణం రాజు, యాదగిరి, నాగచారి, శ్రీను, శ్యామ్ ప్రసాద్, విజయ్ కుమార్, కృష్ణ రావు, సంతోష్, వెంకటేష్, అనిల్ కుమార్, మల్లేష్, నవీన్ చారి, బాలకృష్ణ, లక్ష్మణ్, సాయి, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ – మార్చి 1:(నవభూమి ప్రతినిధి)** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చినటువంటి వాగ్దానం ప్రకారంగా తెల్ల రేషన్ కార్డుదారులకు ఈరోజు సన్నబియ్యం అందజేయడం జరిగింది. బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి గ్రామపంచాయతీ రేషన్ షాపు నందు మొదలై,రాజీవ్ గృహకల్ప వద్ద రెండు చోట్ల, ఎస్సీ కాలనీ అంబేద్కర్ స్టాచ్యూ వద్ద అనంతరం ఫేస్ 1 రేషన్ షాప్ వద్దకు వచ్చి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అందరికీ బియ్యం అందేలా చూడమని డీలర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు కె ఎస్ ఆర్ గారి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు

**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 1:(నవభూమి ప్రతినిధి)** యోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా ఈ నెల 6వ తేదీన పలు ప్రాంతాల్లో జరగబోయే శ్రీ రామ నవమి ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు





# కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదల పట్ల వెన్నుదన్నుగా ఉంటుంది

- కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 01, (నవభూమి ప్రతినిధి) :** స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రోటి కపడ ఔర్ మకాన్ అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదల పట్ల వెన్నుదన్నుగా ఉంటుందని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి సూచన మేరకు కూకట్ పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్ బీ డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సీఎం ఆదేశాల ప్రకారం రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అంటే కరీబి హటావో అనే బాటలో నడుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాన్ని సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సన్న బియ్యం పథకం ప్రారంభించింది అన్నారు. ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీని రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండారగల్ల సంజీవ రావు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, రేష్మ, యమునా, దేవ సహాయం రవి, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ నాయకురాలు యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని ప్రభుత్వం అపాలి

- జేఎన్టీయూ హెచ్ విద్యార్థి సంఘాల నేత ఎరవెల్లి జగన్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 01, (నవభూమి ప్రతినిధి) :** ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని అపాలని జేఎన్టీయూ హెచ్ విద్యార్థి సంఘాల నేత, తెలంగాణ అల్ యూనివర్సిటీస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్ అన్నారు. మంగళవారం జేఎన్టీయూ హెచ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ కేంద్ర విశ్వ విద్యాలయానికి సంబంధించిన 400ఎకరాల భూమి అమ్మకాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ భూములను విద్యార్థుల అవసరాలకు, భవిష్యత్ కి కృషి చేయాలి కానీ కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలని చేస్తున్నా ప్రయత్నాన్ని విరామించుకోవాలి అని డిమాండ్ చేశారు. వేలం ఆపాలని పోరాటం చేస్తున్నా విద్యార్థి సంఘాల విద్యార్థులను అరెస్ట్ లను తీవ్రంగా ఖండించారు. వృక్ష సంపాదను కాపాడాలని, హెచ్సీయు లో అర్ధరాత్రి కూడా బుల్డోజర్ లతో చెట్లను కూల్చడం వల్ల అక్కడి నెమల్ల అర్థనాదలు హృదయపూర్వకంగా ఉన్నాయన్నారు. పర్యావరణ విధ్వంసన్ని వెంటనే అపి, హెచ్సీయు అటవీ సంపాదను, జీవవైవిద్యాన్ని కాపాడాలని అయన రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. హెచ్సీయు భూములను వేలం ఆపకపోతే భారత దేశ వ్యాప్తంగా అన్ని విశ్వ విద్యాలయాలను కలుపుకొని పెద్ద ఎత్తున్న ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

# సమస్యల పరిష్కారానికి స్థానికులు సహకరించాలి

- మచ్చ బొల్లారం డంపింగ్ యార్డ్ తరలింపు కోసం ప్రజలకు అండగా నిలుస్తా
- మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి





**అల్వాల్, నవభూమి ప్రతినిధి , ఏప్రిల్ 1:**మచ్చ బొల్లారం స్మశానవాటికలో అక్రమ డంపింగ్ యార్డు తొలగింపుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెత్త డంపింగ్ యార్డ్ నిరోధించే జేఏసీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు . స్థానికులు, డంపింగ్ యార్డులో ప్లాస్టిక్ దందా నిర్వహించడం కోసం హిందూ స్మశానవాటికను కబ్జా చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఏకంగా చెత్తలోనే కూర్చుని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ధర్నా చేయడంతో మచ్చబోల్లారం డంపింగ్ యార్డు సమస్య రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లిందని స్థానికులు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సహకారం ఉంటే సమస్య పరిష్కారమవుతుందని చెప్పారు . అల్వాల్ సర్కిల్ పరిధిలోని ఎన్నో సమస్యలున్నాయని, ప్రభుత్వ భూములను రక్షించాల్సిన భాధ్యత ప్రజల పై ఉందని, ప్రజలు కూడా ముందుకు రావాలని, తను చేస్తున్న పోరాటంలో ప్రజలు కూడా ముందుకు రావాలని కోరారు

## కార్యకర్తలకు రోగులకు అండగా ఉంటాం

### మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 1:** ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతులమీదుగా సియం రిలీఫ్ ఫండ్ పొందిన కె రమేష్ కుమార్ అందజేశారు . మల్కాజిగిరి నియోజకవర్గంలోని ఆల్వాల్ నివాసి అయిన కె రమేష్ కుమార్ కు సియం రిలీఫ్ ఫండ్ ద్వారా అరవై వేల రూపాయిల చెక్కును స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అంద చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలెవరూ కూడా ఏ అనారోగ్యం వచ్చినా దిగులు పడవద్దని పేదలందరికీ అండగా నేనున్నానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ డోలి రమేష్, ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి ఇతర నాయకుడు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ సద్వినియోగం చేసుకోవాలి

### మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్





**అల్వాల్, నవభూమి ప్రతినిధి , ఏప్రిల్ 1 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల కోసం సన్న బియ్యం పథకాన్ని ప్రతి రేషన్ కార్డు ఓల్డ్ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ కోరారు. మంగళవారం మచ్చిపోలేరు డివిజన్లో రేషన్ షాపుల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి బియ్యం పంపిణీ చేశారు. అన్ని రేషన్ షాపులలో పంపిణీ చేసేందుకు 50 క్వింటాళ్లు చొప్పున ప్రతి దుకాణంలో అందుబాటులో ఉంచారు. సన్న బియ్యం పక్కదారి పట్టకుండా పౌరసరపర శాఖ తగు ఏర్పాటు చేశారు. అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బొబ్బిలి సురేందర్ రెడ్డి , ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి తోట లక్ష్మి కాంత్ రెడ్డి, సిఎల్ యాదగిరి, ఉదయ్ కుమార్, రాజసింహారెడ్డి ,నాగేశ్వరరావు, రేషన్ షాప్ నిర్వాహకుడు కరుణానిధి పాల్గొన్నారు

# ప్రతి పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతోనే సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించాం

- పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- వివేకానంద నగర్ డివిజన్, వెంకటేశ్వర నగర్ కాలనీలో సన్న బియ్యం పథకం ప్రారంభం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 01, (నవభూమి ప్రతినిధి) :** ప్రతి పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా చేపట్టిన సన్నబియ్యం పథకంలో భాగంగా మంగళవారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీ లో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రారంభించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని గాంధీ తో పాటు బాలానగర్ ఎఎస్ఓ కళ్యాణ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయం తో, రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందచేయడం జరుగుతుందన్నారు. ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుయినా ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని, పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు ఉగాది పర్వదినం నుండి ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం రేషన్ దుకాణం ద్వారా పంపిణీ చేస్తున్న ఫోర్టీ ఫైడ్ బియ్యం లో ఐరన్, విటమిన్ బీ12, ఫోలిక్ ఆసిడ్ లు ఉన్నవన్నారు. ఇవి స్త్రీలకు, గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు, అందరికి ఆరోగ్యపరంగా మంచి పోషకాలు లభిస్తాయన్నారు. ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ గడ్డ మీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉండటం జరుగుతుందన్నారు. అర్హులైన నిజమైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందచేస్తాం అని రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతరం ప్రక్రియ అని, రేషన్ బియ్యం అవసరం లేని వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో తిరిగి ఇస్తే నాలుగు పేద కుటుంబాలకు అండగా నిలిచే వారు అవుతారు అని తెలిపారు. రేషన్ బియ్యం దుర్వినియోగం కాకుండా నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, గణేష్ ముదిరాజ్, నాయి నేనీ చంద్రకాంత్ రావు, రాజు యాదవ్, హరినాథ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,యండి. ఇబ్రహీం, ఎల్లం నాయుడు, చంద్రమోహన్ సాగర్, ఎర్రలక్ష్మయ్య, నర్సయ్య,లింగయ్య, తిరుపతి, నరేష్, కాలనీ వాసులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో వార్తలు రాసిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలి

- తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 01, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ ఉద్యమంలో వార్తలు రాసి ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి అన్నారు. తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13వ తేదీ న సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. దీనిలో భాగంగా మంగళవారం నకిరేకల్‌లో తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఆవిష్కరణలో తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. రాజేంద్ర ప్రసాద్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకులు వేముల యాదగిరి, టి యు జేఏసీ నాయకులు రమేష్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల పరిస్థితి నేడు ఆగమ్యగోచరంగా మారిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులతో పాటు, ఉద్యమ వార్తలు రాసిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమం కు ఫోటో, వీడియో,ప్రింట్, ఎలక్ట్రానిక్, మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసంఘటిత కార్మిక సంఘం నాయకులు బాబన్న, తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక రాష్ట్ర కార్యదర్శి కొమ్ము శంకర్, ఎద్దు వెంకన్న, ఎద్దు రవి, తదితరులు పాల్గొన్నారు.

# చలి వేంద్రాలు బాటసారులకు ఎంతగానో ఉపయోగపడుతుంది

- వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు




**కూకట్‌పల్లి, ఏప్రిల్ 0, (నవభూమి ప్రతినిధి) :** చలి వేంద్రాలు రహదారి పైన పోయే బాటసారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ లోని సుమిత్రానగర్ జాతీయ రహదారి పైన చైతన్య నగర్ వినాయక యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చేపట్టినా చలివేంద్రాన్ని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావు లు సందర్శించారు. అక్కడికి వచ్చిన బాటసారులకు మజ్జిగ, త్రాగు నీరును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చైతన్య నగర్ వినాయక యూత్ అసోసియేషన్ వారు మజ్జిగ తాగునీరు కార్యక్రమం ప్రతి వేసవి కాలంలో ఏర్పాటు చేస్తారని.. ఇది ఏడవ సారి పెట్టడం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేసినందుకు చైతన్య నగర్ పెద్దలను, వినాయక యూత్ అసోసియేషన్ వారిని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి కాలనీలో మెయిన్ సెంటర్లలో పెట్టడానికి ముందుకు రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కర్ రావు, చైతన్య నగర్ కమిటీ మెంబర్స్, సుమిత్ర నగర్ వాసులు పాల్గొన్నారు

# పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ ఉగాది కానుక సన్న బియ్యం

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 01 ఏప్రిల్-** చంపపేట్ డివిజన్ పరిధిలోని పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని సీనియర్ కాంగ్రెస్ లీడర్ గోపాల్ ముదిరాజ్ అన్నారు ప్రతి రేషన్ కార్డు పై ఆరు కిలోల సన్న బియ్యం ఇవ్వనున్నారు అని కుటుంబంలోఎంతమంది ఉంటే అంత మందికి ఆరు కిలోలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని అన్నారు ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా పాలన ప్రభుత్వం లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఉగాది కానుక సన్న బియ్యం పథకాన్ని ఏప్రిల్ మొదటి తారీకు నుండి ప్రారంభించడం జరిగిందని అన్నారు ఎల్బీనగర్ ఇన్చార్జ్ మధు యాష్కీ గౌడ్ గారి ఆదేశాలు మేరకు అన్ని రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ జరిగింది అని ఈ సందర్భంగా అన్నారు

# సన్న బియ్యం పంపిణికీ కేంద్రం 10 వేల కోట్ల సహాయం : మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి** :ప్రజలకు పౌర సరఫరాల శాఖ నుంచి సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మల్కాజిగిరి లో డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ మంగళవారం శివపురి కాలనీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకానికి కేంద్ర ప్రభుత్వం తన వాటాగా 10 వేల కోట్ల రూపాయలను సహాయంగా అందజేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమం లో అనిల్, రాజు, మురళి, నాని, చారీ, సంతోష్, సింహం తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంపత్ మాధవ్ రెడ్డికి కేటిఆర్ ఉగాది శుభాకాంక్షలు



**నవభూమి/కుత్బుల్లాపూర్-** కేటిఆర్‌ను బిఆర్ఎస్ నాయకులు, ఉగాదీ పర్వదినం సందర్భంగా కేటిఆర్‌ను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంపత్ మాధవ్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. సంపత్ మాధవ్ రెడ్డి తో పాటు ,బిఆర్ ఎస్ నాయకులు కలిశారు.

# స్విమ్మింగ్ శిక్షణ కొరకు ఉద్యోగుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**ఇల్లెందు ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** సింగరేణి ఇల్లందు ఏరియాలో గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఈత కొలను ఏప్రిల్ మొదటివారంలో ప్రారంభిస్తున్నామని ఇల్లందు ఏరియా జియం వి.కృష్ణయ్య తెలిపారు.

# యువతకు ఆర్థికంగా చేయూత నిచ్చేందుకు రాజీవ్ యువశక్తి పథకం

- కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత పార్టీకి చెందిన ప్రతీ కార్యకర్త, నాయకుడిపై ఉంది
- ఈ పథకం ద్వారా లక్షల మంది పేద ప్రజలకు ఆర్థికంగా ఎంతో లబ్ధి చేకూరుతుంది

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 01, (నవభూమి ప్రతినిధి) :** పేద, వెనుకబడిన యువతకు ఆర్దికంగా చేయూత నిచ్చేందుకు రాజీవ్ యువశక్తి పథకాన్ని ప్రారంభించారని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం ప్రజా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన మంగళవారం పార్టీకార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య మూసాపేట యాదవ బస్తీలో ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టే ఏ పథకమైన ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతీ కార్యకర్త, నాయకుడి పై ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదైనా పని అనుకుంటే సాధించి చూపెడతారని అందుకు నిదర్శనం ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అన్నారు. దేశంలో ముందుగా ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ పథకం ద్వారా లక్షల మంది పేద ప్రజలకు ఆర్థికంగా ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. గతంలో లావు రకం బియ్యం లబ్ధిదారులు అమ్ముకునేవారని, ప్రస్తుతం ఈ సన్న బియ్యం పంపిణీ ద్వారా అలాంటి పరిస్థితి ఏర్పడదన్నారు. ఈ పథకం ద్వారా రూ.50 వేల నుండి నాలుగు లక్షల వరకు ఆర్దిక సాయాన్ని అందిస్తారని, ఇందులో 75 శాతం సబ్సిడీ ఇవ్వడం ద్వారా యువతకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ పథకాన్ని ఉపయోగించుకొని అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









# ఆన్‌లైన్ డెలివరీ ఉద్యోగులకు అండగా బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు

- తొలగించిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సయోధ్య కుదిర్చిన రాజేశ్వరరావు
- ఉద్యోగాలను కోల్పోయిన డెలివరీ బాయ్స్ కృతజ్ఞతలు





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 1, నవభూమి ప్రతినిధి:** నిత్యావసర వస్తువులను క్షణాల్లో వినియోగదారులకు అందించేందుకు పనిచేస్తున్న బ్లింక్ ఇట్ కంపెనీలో ఉద్యోగాలు కోల్పోయిన డెలివరీ ఉద్యోగులకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. ఇటీవల 100 మంది డెలివరీ బాయ్స్ తమ రోజువారీ ఇన్సెంటివ్ పెంచాలని కోరగా, అవగాహన లోపం వల్ల యాజమాన్యంతో విభేదాలు తలెత్తాయి. దీని ఫలితంగా, సుమారు 30 మందిని కంపెనీ నుంచి తొలగించారు. వారం రోజులుగా ఉపాధి కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు వడ్డేపల్లి రాజేశ్వరరావును ఆశ్రయించగా, ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బ్లింక్ ఇట్ యాజమాన్యాన్ని కలిసి సమస్య పరిష్కరించేందుకు చొరవ చూపారు. సయోధ్య కుదిర్చిన రాజేశ్వరరావు... యాజమాన్యంతో చర్చించిన రాజేశ్వరరావు, తొలగించిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని అభ్యర్థించారు. దూర ప్రాంతాల నుండి పొట్టచేత పట్టుకుని వచ్చిన గ్రామీణ యువత ఉద్యోగాలు కోల్పోవడం అన్యాయమని, వారికి మళ్లీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాజేశ్వరరావు ఆదేశాలతో బ్లింక్ ఇట్ యాజమాన్యం సానుకూలంగా స్పందించి, తొలగించిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకుంటామని హామీ ఇచ్చింది. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు ప్రమాదకరం అని హెచ్చరించారు. ఉద్యోగస్తులు యాజమాన్యంతో సమన్వయం చేసుకుంటూ, విధులను క్రమశిక్షణగా నిర్వహించుకోవాలి అని సూచించారు. ఈ పరిణామంతో, ఉద్యోగాలను కోల్పోయిన డెలివరీ బాయ్స్ ఊపిరిపీల్చుకోగా, రాజేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

నవభూమి



# సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సన్న బియ్యం పథకం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్



**శామీర్‌పేట, ఏప్రిల్ 01 (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ అన్నారు. మంగళవారం మేడ్చల్ నియోజకవర్గం లోని శామీర్‌పేట, బాబాగూడ, పొన్నాల్, మలక్ పేట్, అలియాబాద్, బొమ్మరాసిపేట్, పలు గ్రామాల్లో రేషన్ షాపులు వద్ద సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ షాపుల్లో సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని పేర్కొంటూ పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేసి ఉగాది కానుకగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డుసభ్యులు,పార్టీఅధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు

# మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు



**అల్వాల్, నవభూమి ప్రతినిధి ,ఏప్రిల్ 1 :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ 133 కు చెందిన కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ రావు మరియు విజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరడం జరిగింది కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ డోలి రమేష్ పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ

**గుండాల ఏప్రిల్ 1 నవభూమి:** గుండాల మండల కేంద్రంలో జీసీసీ చౌక దుకాణం ద్వారా సన్న బియ్యం ప్రజల కు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన లో బాగంగా జీసీసీ చౌక దుకాణాలు ద్వారా రాష్ట్ర వ్యాప్తగా సన్న బియ్యం ప్రారంభోత్సవంలో భాగంగా గుండాల మండల కేంద్రంలో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మెన్ పగడయ్య, గుండాల గ్రామ పెద్దలు మహిళలు రైతులు మీడియా మిత్రులు, తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం
- రెచ్చగొట్టే పార్టీల కుట్రలను విద్యార్థులు అర్థం చేసుకోవాలి
- కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల్లో ఒక్క అంగుళం భూమి కూడా హెచ్‌సియూ సొంతం కాదు
- భూమిపై పూర్తి యాజమాన్య హక్కు రాష్ట్ర ప్రభుత్వానిదే




**కూకట్‌పల్లి,, ఏప్రిల్ 1, నవభూమి ప్రతినిధి:** బీఆర్ఎస్ బీజేపీ పార్టీలు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్ యు సి) భూవివాదం రాజుకునేలా చేస్తూ విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తూ, రాజకీయ ప్రయోజనాల కోసం కొన్ని పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆరోపించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం హక్కుల గురించి వివాదం తలెత్తిన నేపథ్యంలో, ప్రభుత్వం సుప్రీం కోర్టులో ఈ భూములు తమవేనని నిరూపించుకున్నట్లు తెలిపారు. కంచగచ్చిబౌలి వేలానికి ప్రతిపాదించిన 400 ఎకరాల్లో ఒక్క అంగుళం భూమి కూడా హెచ్‌సియూ సొంతం కాదు. ఈ భూమిపై పూర్తి యాజమాన్య హక్కు రాష్ట్ర ప్రభుత్వానిదే అని డా. సత్యం స్పష్టం చేశారు. విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తూ, తప్పుడు ప్రచారం చేయడమే బీఆర్ఎస్, బీజేపీ లక్ష్యమని ఆరోపించారు. హెచ్‌సియూ స్వాధీనం చేసుకున్న భూములకు బదులుగా 397 ఎకరాలు వర్సిటీకి అప్పగించామని, దీనిపై అప్పటి రిజిస్ట్రార్ సంతకం చేశారని ఆయన తెలిపారు. కానీ 19 సంవత్సరాలుగా వివాదంలో ఉన్న భూములు అటవీ భూములుగా మారాయంటూ కొన్ని వర్గాలు తప్పుడు వాదనలు వినిపిస్తున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు విద్యార్థులను రెచ్చగొట్టే విధంగా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, ఈ కుట్రలను విద్యార్థులు అర్థం చేసుకోవాలని కోరారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే, కొన్ని వర్గాలు దీన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా బీఆర్ఎస్ హయాంలో దొంగ పత్రాలు సృష్టించి, లక్షల ఎకరాల భూములు అక్రమంగా అమ్ముకున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 10 ఏళ్లుగా కొనసాగుతున్న భూ వివాదాలను పరిష్కరించే దిశగా ముందడుగు వేస్తుందని అన్నారు. యూనివర్సిటీ విద్యార్థి నాయకులు గమనించాలి. మీరు యూనివర్సిటీలో చదువుకోవాలి. మనకు కష్టం వచ్చినప్పుడు, మనకు సౌకర్యాలు లేనప్పుడు ప్రభుత్వాన్ని నిలదీయాలి. మేమంతా కూడా విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి వచ్చాము, అని ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ వివాదంపై మరింత స్పష్టత వచ్చే వరకు, విద్యార్థులు వాస్తవాలను తెలుసుకుని, తప్పుదారి పట్టకుండా ఉండాలని టీపీసీసీ విజ్ఞప్తి చేసింది.

# మేడ్చల్లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన, కాంగ్రెస్ నాయకులు







**మేడ్చల్ - ఏప్రిల్ 1:(నవభూమి ప్రతినిధి)** సన్న బియ్యం పంపిణీ పేదలకుసిఎం రేవంత్ రెడ్డి చొరవతోనే సన్న బియ్యం పథకం :మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమతెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వారమని సిఎం రేవంత్ రెడ్డి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు పరిధిలోని చౌకధారుల సముదాయ దుకాణాల నెంబర్ :- 18,21,23 రేషన్ షాపుల్లో సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ,రాహుల్ గాంధీ ఆలోచనలతో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ పేర్కొంటూ పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేసి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ గుర్తు చేశారు

ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ డీలర్లు వారాల అనిల్,మొలంగిరి రామకృష్ణ చారి,కనకాల నరేష్,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బర్ల సంతోష్ ముదిరాజ్,మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ నడికొప్పు శంకర్ ముదిరాజ్ లబ్ధిదారులు మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్పార్టనాయకులు,కార్యకర్తలు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.సన్న బియ్యం రేషన్ కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగురాజమేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం రేషన్ కేంద్రాన్ని మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు ముఖ్య అతిథిగా హాజరై ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడికి కడుపునిండా మూడు పూటలా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ప్రశంసించారు.అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,పౌరసరఫరాల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు సింగరేణి పోచయ్య,సొసైటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనంత్ రెడ్డి,కుమార్ యాదవ్,గ్రామస్తులు కోలా వెంకటేష్,డప్పు కృష్ణ,భాగిరెడ్డి,గౌతమ్,మున్సిపల్ సిబ్బంది మహేందర్ రెడ్డి,తొర్రి మహేందర్,రేషన్ షాపు నిర్వాహకులు పాల్గొన్నారు.లిసన్న బియ్యం రేషన్ కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగురాజుమేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం రేషన్ కేంద్రాన్ని మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు ముఖ్య అతిథిగా హాజరై ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడికి కడుపునిండా మూడు పూటలా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ప్రశంసించారు.అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,పౌరసరఫరాల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు సింగరేణి పోచయ్య,సొసైటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనంత్ రెడ్డి,కుమార్ యాదవ్,గ్రామస్తులు కోలా వెంకటేష్,డప్పు కృష్ణ,భాగిరెడ్డి,గౌతమ్,మున్సిపల్ సిబ్బంది మహేందర్ రెడ్డి,తొర్రి మహేందర్,రేషన్ షాపు నిర్వాహకులు పాల్గొన్నారు

## హైదరాబాద్ విశ్వవిద్యాలయం భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ, ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కమిటీ నిరసన రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ :1(నవభూమి ప్రతినిధి)** ర్రాష్ట్రవిశ్వవిద్యాలయానికి చెందిన 400 ఎకరాల భూమిని విక్రయించేందుకు చేసిన ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కమిటీ నిరసన వ్యక్తం చేసింద

## సనత్ నగర్ ఇన్చార్జి డా. కోట నీలిమ ఆధ్వర్యంలో ఘనంగా జై బాపు, జై భీమ్ జై సంవిధాన్



**హైదరాబాద్, ఏప్రిల్ 01, ( నవభూమి ):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో, ఎఐసీసీ నిర్దేశించిన 'జై బాపు, జై భీమ్, జై రాజ్యాంగం' కార్యక్రమాన్ని సనత్‌నగర్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ కోటా నీలిమ నేతృత్వంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం మార్చి 29న బన్సీలాల్‌పేట్, రామ్‌గోపాల్‌పేట్, మొండామార్కెట్ డివిజన్‌లలో, ఏప్రిల్ 1, 2025న సనత్‌నగర్, అమీర్‌పేట్, బేగంపేట్ డివిజన్‌లలో ఏర్పాటు చేశారు. హాజరైన వారు సమానత్వం, న్యాయం, రాజ్యాంగ విలువలను ప్రోత్సహించే ప్రమాణాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు హేమంత్ సింగ్, అనురాగ్, హనీఫ్, చిరంజీవి, రజినీకాంత్, ఎస్ ఎస్ రావు, అబ్బాస్ షరీఫ్, విజయ్ ఎలీషా, సీనియర్ నేతలు, మహిళలు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. మహాత్మా గాంధీ మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సిద్ధాంతాలను పునరుద్ఘాటిస్తూ, రాజ్యాంగంపై నిబద్ధతను మరింత బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని డాక్టర్ కోట నీలిమ వివరించారు

## రూ. 1,260 కోట్ల ఐపీవో కోసం సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన పార్క్ మెడి వరల్డ్ లిమిటెడ్

**హైదరాబాద్ 01, ఏప్రిల్ ( నవభూమి ):** పార్క్ బ్రాండ్ కింద 13 ఎన్ ఏ బి హెచ్ అక్రెడిటెడ్ మల్టీ-సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్వహిస్తున్న పార్క్ మెడి వరల్డ్ లిమిటెడ్ తమ ఐపీవోకి సంబంధించి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను (డీఆర్‌హెచ్‌పీ) మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. ఇష్యూ కింద షేర్ల జారీ ద్వారా రూ. 1,260 కోట్లు సమీకరించాలని కంపెనీ భావిస్తోంది. ఒక్కో షేరు ముఖ విలువ రూ. 2గా ఉంటుంది. ఆఫర్‌లో భాగంగా తాజాగా రూ. 960 కోట్ల వరకు విలువ చేసే షేర్లను జారీ చేయనుండగా, ఆఫర్ ఫర్ సేల్ విధానంలో రూ. 300 కోట్ల వరకు విలువ చేసే షేర్లను విక్రయించనున్నారు.2024 సెప్టెంబర్ 30 నాటి గణాంకాల ప్రకారం (మూలం: క్రిసిల్ నివేదిక) 3,000 పడకల సామర్థ్యంతో పార్క్ మెడి వరల్డ్ ఉత్తర భారతదేశంలో రెండో అతి పెద్ద ప్రైవేట్ ఆస్పత్రుల చెయిన్‌గా నిలుస్తోంది. అలాగే హర్యానాలో 1,600 పడకలతో రాష్ట్రంలోనే అతి పెద్ద ప్రైవేట్ హాస్పిటల్ చెయిన్‌గా కార్యకలాపాలు సాగిస్తోంది. నువామా వెల్త్ మేనేజ్‌మెంట్, సీఎల్ఎస్ఏ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్, ఇంటెన్సివ్ ఫిస్కల్ సర్వీసెస్ ప్రైవేట్ సంస్థలు ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత

- ఆందోళన తీవ్రతరం చేసిన ఏబీవీపీ
- విద్యార్థి సంఘాలు, బీజేపీ, సీపీఎం నేతల అరెస్ట్
- మెయిన్ గేట్ వద్ద భారీ పోలీసు బందోబస్తు

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 1:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు, ఇతర విద్యార్థులు భూములను వేలం వేయవద్దని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆందోళన తీవ్రరూపం దాల్చింది. క్యాంపసులోని విద్యార్థులంతా మంగళవారం ఉదయం మెయిన్ గేట్ వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. హెచ్సీయూ విద్యార్థుల ఆందోళనకు భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు తెలపడంతో రాజకీయంగా మరింత వేడెక్కింది. గచ్చిబౌలిలోని కేంద్రీయ విశ్వవిద్యాలయం మెయిన్ గేటు వద్ద మంగళవారం ఏబీవీపీ ఇతర విద్యార్థులు బైఠాయించి ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 400 ఎకరాల భూమిని విక్రయించాలనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. దోపిడి రాజ్యం.. దొంగల రాజ్యం.. అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. అనంతరం విద్యార్థులను పోలీసులు బలవంతంగా లోపలికి వెళ్లగొట్టారు. విద్యార్థుల ఆందోళనకు మద్దతు ఇవ్వడానికి వచ్చిన జంతు ప్రేమికుడు, బిజెపి నేత చీకోటి ప్రవీణ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, యువ మోర్చా నాయకులు, సిపిఎం శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి చల్లా శోభన్, ఇతర నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ 400 ఎకరాల భూములతో సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధం లేదని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ విద్యార్థులు మాత్రం ఆ భూములు తమవేనంటూ గట్టిగా పోరాడుతున్నారు. ఇందిరాగాంధీ హయాంలో కేటాయించిన 2300 ఎకరాలకు పైగా భూమిని విద్య, పరిశోధనలకు మాత్రమే ఉపయోగించాలని పేర్కొనగా అదే పార్టీకి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మకానికి పెట్టారని విద్యార్థి పరిషత్ నేతలు ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లో భూముల వేలాన్ని అడ్డుకుంటామని ఏబీవీపీ నేతలు, ఆందోళనకారులు హెచ్చరించారు.










# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్ కౌంటర్, తెలంగాణకు చెందిన మహిళా మావోయిస్టు మృతి

- కుటుంబ సభ్యులు అల్వాల్లో నివాసం



**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 1 :** ఛత్తీస్ గడ్ జరిగిన ఎన్ కౌంటర్ లో మావోయిస్టు ముఖ్య నాయకురాలు మృతి చెందారు. సోమవారం ఉదయం దంతేవాడ జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్ లో ఉమ్మడి వరంగల్ జిల్లాలకు మావోయిస్టు పార్టీ ముఖ్య నాయకురాలు మరణించారు. మృతురాలు దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతిగా పోలీసులు గుర్తించారు. మావోయిస్టు నాయకురాలు చైతు ఉమ్మడి వరంగల్ జిల్లా కడవెండి గ్రామం, ఆమె 35 ఏళ్ల క్రితం మావోయిస్టు పార్టీలో చేరారు. ఎల్ఎల్బీ చదివిన చైతు తిరుపతిలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. అలాగే మహిళా సంఘంలో పనిచేశారు. సీఎం చంద్రబాబు అలిపిరి దాడి అనంతరం రేణుక అలియాస్ చైతు మావోయిస్టు పార్టీలోకి పూర్తిస్థాయి కార్యకర్తగా మారాయి. రేణుక అలియాస్ చైతు ఎర్రంరెడ్డి సంతోష్ రెడ్డిని వివాహం చేసుకున్నారు. ఎర్రం రెడ్డి సంతోష్ రెడ్డి ఎన్ కౌంటర్ తర్వాత మావోయిస్టు నేత శాఖమూరి అప్పారావు సహచరిణిగా... విప్లవోద్యమంలో స్పెషల్ జోనల్ కమిటీ నంబర్‌గా కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. రజాకార్లకు వణుకు




పుట్టించిన గ్రామంలో రేణుక తండ్రి ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ చేశారు. ఆమెకు ఇద్దరు సోదరులు ఉన్నారు. ఒక సోదరుడు న్యాయవాదిగా పనిచేస్తున్నారు. మరొక సోదరుడు దేశ రాజధాని దిల్లీలో జర్నలిస్టుగా పనిచేస్తున్నట్టు సమాచారం. కడవెండి గ్రామం అంటేనే రజాకార్లకు గుండెల్లో వణుకు పుట్టించిన గ్రామం, విప్లవాల ఖిల్లాగా పేరుంది. రచయిత్రి కూడా అయిన రేణుక మరణంతో కడవెండి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

అల్వాల్‌లో నివాసం ఉంటున్న కుటుంబ సభ్యులు అల్వాల్ పరిధిలోని వెంకటాపురంలోని రామచంద్రయ్య కాలనీలో గుమ్మడవెల్లి రేణుక అలియాస్ భాను తల్లిదండ్రులు నివాసం ఉంటున్నారు. తండ్రి గుమ్మడవెల్లి సోమయ్య, తల్లి గుమ్మడివిల్లి జయమ్మ, స్వగ్రామం కడవెండి, దేవరుప్పుల మండలం, జనగామ జిల్లా. విద్యాభ్యాసం కడవెండిలో చేసిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంటర్,డిగ్రీ, ఎల్.ఎల్.బి గోల్డ్ మెడల్ పొందిందని, 2003 వ సంవత్సరంలో ఉద్యమంలోకి వెళ్లిందని తెలిపారు. ఎన్కౌంటర్ అయిందని తెలవగానే కుటుంబ సభ్యులందరూ కన్నీరు మున్నీరయ్యారు. చతిస్గడ్ కు పార్థివ దేహాన్ని తీసుకురావడానికి వెళ్తున్నామని తెలిపారు. మృతదేహాన్ని స్వగ్రామమైన కడవెండుకు తీసుకెళ్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

## కుత్బుల్లాపూర్‌లో సన్నబియ్యం పంపిణి ప్రారంభించిన, కాంగ్రెస్ నాయకులు







**కుత్బుల్లాపూర్– ఏప్రిల్ 1:(నవభూమి ప్రతినిధి)** ప్రతి.ష్టాత్మకంగా చేపడుతున్న చౌక దారుల దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రమంతా శ్రీకారం చుడుతున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సూచనల మేరకు ఈ రోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రాజీవ్ గాంధీ నగర్ చౌకదారుల దుకాణలలో పేద ప్రజల కోసం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి సన్న బియ్యం కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ షేక్ రఫీయాబేగమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్ల దివాకర్, కోలన్ జీవన్ రెడ్డి, కోలన్ బల్ రెడ్డి, సాయి రాజు, శ్రీనివాస్ గౌడ్, షేమ్ శుద్దీన్, ఫరీద్, బుద్ధం, యేసు, రాజేందర్, వాసు, మురళి, ఆరావింద్, బిక్కన్ షా, షకీల్, వీర బాబు, సాగర్రెడ్డి,హరీష్, నానిపాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చౌక దారుల దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి గౌ౹౹ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్రమంతా శ్రీకారం చుడుతున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి గారి సూచనల మేరకు ఈ రోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రగతి నగర్ చౌక దారుల దుకాణలలో పేద ప్రజల కోసం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి సన్న బియ్యం కార్యక్రమంలో పాల్గొని సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ షేక్ రఫీయాబేగమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్ల దివాకర్, కోలన్ జీవన్ రెడ్డి, వాసు, మురళి, ఆరావింద్, బిక్కన్ షా, వీర బాబు, సాగర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మహేష్, బల్వంత్ రెడ్డి, నారాయణ రెడ్డి, తులసి దాస్, రవీందర్, రఫాత్, మధుసూదన్ రెడ్డి మరియు కార్యకర్తలు , కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చౌక దారుల దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి తెలంగా సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రమంతా శ్రీకారం చుడుతున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి గారి సూచనల మేరకు ఈ రోజు నియోజకవర్గం లోని 127 డివిజన్ అధ్యక్షులు బి. శివ కుమార్ గారి ఆధ్వర్యంలో రంగారెడ్డి నగర్ లోని ఇంద్ర గాంధీ నగర్ , ఆదర్శ నగర్, సుమిత్ర నగర్, మారుతీ నగర్, వెంకట్ రామ్ రెడ్డి నగర్ చౌక దారుల దుకాణలలో పేద ప్రజల కోసం సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించి సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కె.జయరాం, మాజీ వార్డ్ మెంబెర్ పెండ్లి భాస్కర్ రెడ్డి, తైలం శ్రీనివాస్, యూసుఫ్, శ్యామ్ బాబు, హన్మి రెడ్డి, అల్తాఫ్, నయీమ్ , వెంకటేష్, అనంతరెడ్డి, భాస్కర్ సాగర్, సంతోష్, రాము, మమత, చిన్నమ్మ, లక్ష్మీ రెడ్డి, లక్ష్మి, మంజుల, గీత, ప్రియాంక పాల్గొన్నారు.

## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఏఐ ఆధారిత
## నాన్-ఇన్వేసివ్ చికిత్సను ప్రారంభించిన కేర్ హాస్పిటల్స్

**ఖైరతాబాద్ ఏప్రిల్ 01 (నవభూమి ప్రతినిధి)–** తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లోని రోగులకు న్యూరో, మూత్ర సంబంధిత, జీర్ణాశయ సంబంధిత సమస్యలకు నాన్–ఇన్వేసివ్ చికిత్స అందించేందుకు కేర్ హాస్పిటల్స్ నూతన చికిత్సా విధానాన్ని ప్రారంభించింది. ఆరోగ్య సంరక్షణలో ప్రముఖ సంస్థ అయిన, కేర్ హాస్పిటల్స్, జోగో హెల్త్‌తో కలిసి, కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత నాన్–ఇన్వేసివ్ చికిత్సను ప్రారంభించింది. ఈ వినూత్న చికిత్సా విధానం ప్రత్యేకంగా న్యూరో, యూరో గాస్ట్రో సంబంధిత సమస్యల కోసం రూపొందించబడింది. అమెరికాలో అభివృద్ధి చేయబడిన జోగో హెల్త్ సాంకేతికత, ప్రత్యేకమైన వేర్‌బుల్ ఎలక్ట్రో మయోగ్రాఫీ (ఈఎంజీ) సెన్సార్లు, కృత్రిమ మేధస్సు, మరియు తక్షణ బయోఫీడ్‌బ్యాక్ ద్వారా నరాల పనితీరును మెరుగుపరిచేలా రూపొందించబడింది. హార్వర్డ్ మెడికల్ స్కూల్ మయో క్లినిక్‌తో పరిశోధనల ద్వారా పరీక్షించబడిన ఈ సాంకేతికత ఇప్పటికే అమెరికా, కెనడా ఆసియాలోని ప్రముఖ ఆసుపత్రుల్లో ఉపయోగంలో ఉంది.కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్, డాక్టర్ నిఖిల్ మాథుర్‌లి మాట్లాడుతూ, "జోగో హెల్త్‌తో కలిసి పని చేయడం వల్ల రోగులకు మెరుగైన చికిత్స అందించగలుగుతున్నాం. ఇది నాన్–ఇన్వేసివ్, సమర్ధవంతమైన అందుబాటులో ఉండే చికిత్సా విధానం," అని తెలిపారు.కేర్ హాస్పిటల్స్ జోనల్ సీఓఓ శ్రీ బిజు నాయర్‌లి మాట్లాడుతూ, "కేర్ హాస్పిటల్స్‌లో, మేము ఎప్పటికప్పుడు నూతన వైద్య సాంకేతికతలను



రోగులకు అందించేందుకు కృషి చేస్తున్నాం. జోగో హెల్త్ కృత్రిమ మేధస్సు ఆధారిత చికిత్సతో, చికిత్సా విధానాల్లో కొత్త మార్పులు తెచ్చాం. ఇది శస్త్రచికిత్సల అవసరాన్ని తగ్గించి, రోగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది" అని తెలిపారు.జోగో హెల్త్ సహ వ్యవస్థాపకులు మరియు ప్రెసిడెంట్ శ్రీ శివ నటరాజ్‌లి, మాట్లాడుతూ, "కేర్ హాస్పిటల్స్‌తో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. మా సాంకేతికత ద్వారా, రోగుల రికవరీ వేగంగా జరిగే అవకాశం ఉంది" అని అన్నారు.హైదరాబాద్, బంజారా హిల్స్ లోని కేర్ హాస్పిటల్స్ లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ ఆకాశ్ చౌధరి (క్లినికల్ డైరెక్టర్ మరియు సీనియర్ కన్సల్టెంట్ గాస్ట్రోఎంటరాలజీ), డాక్టర్ ఊమేశ్ టీ (క్లినికల్ డైరెక్టర్ మరియు సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజీ), డాక్టర్ పి. వంశీ కృష్ణ (సీనియర్ కన్సల్టెంట్ హెచ్.ఓ.డీ. యూరోలాజీ), వారి బృందం, విభాగాధిపతులు సీనియర్ డాక్టర్లు మరియు జోగో హెల్త్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంద్రియా' జ్యువెలరీ షోరూమ్ ప్రారంభం

**ఖైరాతాబాద్ ఏప్రిల్ 01 (నవభూమి ప్రతినిధి)–** ఆభరణాల ప్రియుల ప్రియమైన గమ్యస్థానంగా మారడమే లక్ష్యంగా 'ఇంద్రియా' ఆదిత్య బిర్లా జ్యువెలరీ విస్తరణ చేపట్టింది. అందులో భాగంగా ఏఎస్ రావు నగర్‌లో తన మూడో షోరూమ్‌ను ప్రారంభించింది. కేవలం వారం రోజుల్లోనే కొండాపూర్, కొంపల్లి ప్రాంతాల్లో షోరూమ్‌లు ప్రారంభించిన తర్వాత ఇప్పుడు ఈ స్టోర్ ప్రారంభించడం ద్వారా ఇంద్రియా హైదరాబాద్ మార్కెట్లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ఈ సందర్భంగా ఇంద్రియా సీఈఓ సందీప్ కోహ్లీ మాట్లాడుతూ దేశవ్యాప్త విస్తరణలో భాగంగా దక్షిణాదిలోకి ప్రవేశించామన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో మరిన్ని దుకాణాలు ప్రారంభించాలన్న ప్రణాళికలు ఉన్నాయన్నారు. హైదరాబాద్ చాలా కాలంగా అద్భుతమైన ఆభరణాలకు పర్యాయపదంగా ఉందన్నారు. ఇది దాని రాజ వారసత్వం, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ముత్యాల నగరం అని పిలువబడే ఈ నగరం చక్కటి హస్తకళకు ప్రసిద్ధి చెందిందన్నారు. క్లిష్టమైన కుందన్, పోల్కి డిజైన్లతో పాటు బస్రా ముత్యాల కళాత్మక ఆకర్షణ ఈ నగరానికి ప్రత్యేక గౌరవాన్ని తీసుకు వచ్చాయన్నారు. హస్తకళను గౌరవించే హైదరాబాద్ ఇప్పటికి సంప్రదాయ ఆభరణాల శైలిని ప్రదర్శించే ఒక ప్రధాన గమ్యస్థానంగా ఉందన్నారు.అందం, ప్రాచీనత సమ్మిళితంగా రూపొందించిన ఈ షోరూమ్‌లో ప్రత్యేకంగా 'కారిగరి గది' ఉందన్నారు. ఇది ఇంద్రియా ప్రత్యేక శిల్పకళను, సృజనాత్మకతను కొత్త వినియోగదారులకు చేరువ చేస్తుందన్నారు. గత జూలైలో మొదటి షోరూమ్ ప్రారంభించినప్పటి నుంచి ఇంద్రియా దేశవ్యాప్తంగా తన నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరించుకుందన్నారు. భారతదేశంలో 18 స్టోర్లను నెలకొల్పిందన్నారు. వీటిలో ఢిల్లీలో ఐదు, ముంబయిలో మూడు, అహ్మదాబాద్, జైపూర్, పుణే, హైదరాబాద్‌లో రెండు చొప్పున, ఇండోర్, సూరత్‌లో ఒక్కొక్కటి ఉన్నాయన్నారు. 15,000 పైగా ఎంపిక చేసిన




ఆభరణాలు, 5,000 పైగా ప్రత్యేక డిజైన్లతో ఇంద్రియా ఆభరణాల ప్రేమికుల కోసం అపూర్వమైన ఎంపికను అందిస్తుందన్నారు. ఇది దక్షిణాదిలో బ్రాండ్ అభివృద్ధికి బలమైన వేదికను సిద్ధం చేస్తుందన్నారు. ఆభరణాలు ఇప్పుడు కేవలం పెట్టుబడిగా మాత్రమే కాకుండా, వ్యక్తిత్వాన్ని తెలియజేసే ప్రత్యేక ప్రతీకగా మారుతున్నాయని చెప్పారు. ఇంద్రియాలో అపురూపమైన డిజైన్లు కలవన్నారు. ప్రాచీన సాంస్కృతిక వారసత్వం, విలాసవంతమైన ఆభరణాలపై నమ్మకం కలిగిన హైదరాబాద్‌లో మా కొత్త షోరూమ్ను ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు.

## ఐపీవో కోసం సెబీకి డీఆర్‌హెచ్‌పీ
## దాఖలు చేసిన జైన్ రిసోర్స్ రీసైక్లింగ్ లిమిటెడ్

**హైదరాబాద్ 01 ఏప్రిల్ (నవభూమి):** జైన్ రిసోర్స్ రీసైక్లింగ్ లిమిటెడ్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌కి (ఐపీవో) సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను (డీఆర్‌హెచ్‌పీ) దాఖలు చేసింది. 2022–2024 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో ఆదాయంపరంగా భారత్‌లో అతి పెద్దదైన, అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న నాన్–ఫెర్రస్ మెటల్ రీసైక్లింగ్ దిగ్గజంగా కంపెనీ కార్యకలాపాలు సాగిస్తోంది. ఇష్యూ ద్వారా రూ. 2,000 కోట్ల వరకు సమీకరించనుండగా, ఇందులో రూ. 500 కోట్ల వరకు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనున్నారు. అలాగే రూ. 1,500 కోట్ల వరకు విలువ చేసే షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో విక్రయించనున్నారు. ఓఎఫ్ఎస్ కింద ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డరు కమలేష్ జైన్ రూ. 1,430 కోట్ల వరకు, ఇతర సెల్లింగ్ షేర్‌హోల్డర్ మయాంక్ పరీక్ రూ. 70 కోట్ల వరకు విలువ చేసే షేర్లను విక్రయించనున్నారు. కంపెనీకి కమలేష్ జైన్ ప్రమోటరుగా ఉన్నారు.

దాదాపు ఏడు దశాబ్దాల ఘన వారసత్వంతో, జైన్ రిసోర్స్ రీసైక్లింగ్ లిమిటెడ్ సంస్థ ప్రధానంగా నాన్–ఫెర్రస్ మెటల్ స్క్రాప్‌ను రీసైక్లింగ్ చేయడం ద్వారా నాన్–ఫెర్రస్ ఉత్పత్తులను తయారు చేస్తోంది. లండన్ మెటల్ ఎక్స్చేంజ్‌లో లెడ్ ఇన్‌గోట్ బ్రాండ్‌ను లిస్ట్ చేసిన రెండు దేశీ రీసైక్లింగ్ కంపెనీల్లో జైన్ రిసోర్స్ కూడా ఒకటి. దీంతో అంతర్జాతీయ ప్రమాణాలతో మరింత విస్తృత స్థాయిలో కస్టమర్లకు ప్రోడక్టులను అందించేందుకు కంపెనీకి వీలవుతుంది. బీఆర్‌ఎల్‌ఎంలతో సంప్రదింపుల మేరకు రూ. 100 కోట్ల వరకు ప్రీ–ఐపీవో ప్లేస్‌మెంట్ చేపట్టే అంశాన్ని కంపెనీ పరిశీలించవచ్చు. ఒకవేళ ప్రీ–ఐపీవో ప్లేస్‌మెంట్ పూర్తయితే, సమీకరించినంత మొత్తం, తాజా ఇష్యూ నుంచి తగ్గించబడుతుంది. ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను నిర్దిష్ట రుణాలను చెల్లించివేయడం కోసం, ఇతరత్రా కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది. డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్, మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్, పీఎల్ క్యాపిటల్ మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# పేదల కోసం ముందుచూపుతో రేవంత్ రెడ్డి పాలన

## కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి





**కూకట్ పల్లి, ఏప్రిల్ 1, నవభూమి ప్రతినిధి:** పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ప్రశంసించారు. మంగళవారం సాయినగర్ రేషన్ షాపులో జరిగిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మహత్తరమైన నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. పేద ప్రజలు మార్కెట్‌లో అధిక ధరల కారణంగా సన్న బియ్యం కొనలేని పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకుని, రేషన్ షాపుల ద్వారా అందుబాటులోకి తెచ్చిన విధానం ప్రశంసనీయం అని తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీ పేదలకు పండుగ లాంటి రోజు, అని వ్యాఖ్యానించిన ఆయన, రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తెలంగాణ అభివృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. అనంతరం రేషన్ షాపు యజమాని వెంకటస్వామి, యుగంధర్ రెడ్డిని సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, దళిత నేత జెల్లా శివ, చింటు, మనోజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని బండి దంపతులకు ఆహ్వానం



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 01, (నవభూమి ప్రతినిధి) :** శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల 6వ తేదీన దీప్తి శ్రీనగర్ లోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ను నిర్వహిస్తున్నారు. దీనిని పురస్కరించుకొని డివి. మోహన్ రావు, బాలకృష్ణ లు మంగళవారం కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ దంపతులకు జూబ్లీహిల్స్ లోని వారి నివాసం లో కలిశారు. అనంతరం ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు

# కుత్బుల్లాపూర్‌లో బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు

■ దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్



**కుత్బుల్లాపూర్ -ఏప్రిల్ 1:(నవభూమి ప్రతినిధి)** సెంట్రల్ యూనివర్సిటీ హెచ్సీ సి యు భూములను తెలంగాణ ప్రభుత్వం అమ్మే ప్రయత్నం లో భాగంగా మొన్న రాత్రికి రాత్రి ప్రోక్లైనర్లు పెట్టి మహా వృక్షాలను పెకలించి వేస్తున్న సందర్భంగా యూనివర్సిటీ స్థలాలను కాపాడాలని ఏబీవీపీ, బీజేపీ యువమోర్చ నిరసనకు పిలుపునియడంతో దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, బీసీ మోర్చా అధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు, యువమోర్చ అధ్యక్షులు యశ్వంత్, శివనాయక్,గణేష్ తదితరులను ముందస్తుఅరెస్ట్చేయడంజరిగిందిమున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు పెంక మీదకేని పొయ్యిలో పడ్డట్టు అయింది గత బీఆర్ఎస్, దొందూ దొందే అనే చందంగా తయారయ్యాయి అలవుగాని హామీలు ఇచ్చి అవి నెరవేర్చలేక ప్రజా ఆస్తులు అమ్మె ప్రయత్నం చేయడం విడ్డూరం ఇలా అమ్ముకుంటూ పోతే భవిష్యత్తు లో ప్రజా అవసరాలకు భూమి కరువయ్యే పరిస్థితి వస్తుందిఒకదిక్కుఅధికార పార్టీ నాయకులు కబ్జాలు ఒకదిక్కు ప్రభుత్వం భూములు అమ్మకాలు ఒక దిక్కు మేము బీజేపీ ఆధ్వర్యంలో కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణారెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కి బౌరంపేట్ గ్రామంలో ప్రస్తుత పాఠశాల స్థలం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు అని వెంటనే 5 ఎకరాల స్థలం కేటాయించగలరని విజ్ఞప్తులు ఇవ్వడం జరిగింది ఇంతవరకు కేటాయింపులు లేవు అని వాపోయారు ఇలా భూములు కబ్జాలు అమ్మకాలు మానుకోవాలని బీజేపీ తరపున డిమాండ్ చేస్తున్నాం కుత్బుల్లాపూర్ లో ముందుస్తు

**బీజేపీ నేతల ముందస్తు అరెస్టు**



తేద కుత్బుల్లాపూర్ పోలీసు అధికారులు శాంతి భద్రతల పరిరక్షణ కోసం హెచ్ సియుభూములసమస్యపైనిర్వహించాల్సిన కార్యక్రమానికి ముందు బీజేపీ నేతలను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ చర్య శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడటానికి తీసుకున్నదని పోలీసులు తెలిపారు.అధికారిక సమాచారం ప్రకారం, నిఘా వివరాలు మరియు భద్రతా ఆందోళనల ఆధారంగా కీలక బీజేపీ నేతలను ఈ ఉదయం అరెస్టు చేశారు. ప్రజా శాంతి మరియు నిత్య జీవన వ్యవహారాలకు భంగం కలగకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.అయితే, బీజేపీ నేతలు ఈ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ, ఇవి ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలని మరియు అధికార పార్టీ అణచివేత విధానంలో భాగమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలను అణచివేయడానికి పోలీసు విభాగాన్ని దుర్వినియోగం చేస్తోందని వారు పేర్కొన్నారు.సీనియర్ బీజేపీ నేత మరియు కుత్బుల్లాపూర్ అసెంబ్లీ మాజీ కన్వీనర్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ, "మా నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యంపై దాడి. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే ప్రతి ఒక్కరినీ అణగదొక్కే దురుద్దేశంతో ఈ చర్యలు చేపడుతున్నారు.అనివ్యాఖ్యానించారు.పోలీసులు ఈ అరెస్టులను కేవలం ముందస్తు జాగ్రత్త చర్యగా వివరిస్తూ, నిర్దిష్ట సమయంలో వారిని చట్టపరంగా విడుదల చేస్తామని స్పష్టం చేశారు.ఈ ఘటనతో రాజకీయ వివాదం చెలరేగడంతో, బీజేపీ కార్యకర్తలు తమ నాయకుల అరెస్టుకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. దీంతో రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ మరింత పెరిగింది.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీజేపీ నాయకుల అరెస్ట్: జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేసిన వారిలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్లజై శంకర్ గౌడ్, జీడిమెట్ల డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు పులి బలరాం, 129 సూరారం డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కేశవ్ యాదవ్, సురేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సైదులు, భారతి, గుడియా, స్వాతి, సరోజినీ, దీపక్, సాయి దిలీప్ తదితరులు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసింది

**హైదరాబాద్ 01, ఏప్రిల్ ( నవభూమి ):** కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ జగదీర్ గుట్ట ఆసుబెస్ట్ ఆఫ్ కమాన్ వద్ద భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశం బాలాజీ అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని గత ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని సంక్షేమ బోర్డులో ఉన్న కోట్లాది రూపాయలు దిగమింగినారని అన్నారు భారతదేశంలో అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఉండాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు యూపీఏ ప్రభుత్వ సోనియాగాంధీ నాయకత్వంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు కార్మికుల , కష్టజీవుల, శ్రమజీవుల ,మైనార్టీల దళితుల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం ప్రజా పాలన వచ్చిందని ఈ ప్రజా పాలన అందరి సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాళ్లకు న్యాయం జరుగుతుందని అన్నారు 65 సంవత్సరాలు నిండిన ప్రతి భవాన నిర్మాణ కార్మికునికి కనీసం సంక్షేమ బోర్డు నుండి పదివేలు పింఛన్ ఇవ్వాలని కోరారు భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అనేక ఉన్నాయని వాటితోపాటు పింఛన్ విషయాన్ని ఐ ఎన్ టి సి తెలంగాణ రాష్ట్రం కమిటీ అధ్యక్షులు గుంజ శీను జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి గారు కార్మిక నాయకుడు చింతల నాగరాజు గారు జాతీయ కార్యదర్శి భూదాలఅమర్ బాబు గారు నడిమింటి నాగరాజు



ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల బృందం సిఎం రేవంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రం ఇస్తామని అన్నారు హైదరాబాద్ జంట నగరాలలో భవన నిర్మాణ కార్మికులకు అడ్డాలు ఏర్పాటు చేసి కనీసం వసతులు కల్పించాలని కోరుతామని అన్నారు ఈ కార్యక్రమంలో చిట్టి నాడు సిమెంటు హైదరాబాద్ బ్రాంచ్ మేనేజర్ మాధవరెడ్డి కూకట్పల్లి డివిజన్ ఆర్ మదన్ ,సాయి కార్మికులు పని ప్రదేశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రక్షణ వివరాలు చిట్టి నాడుసిమెంటు బృందం వివరించారు ఈ కార్యక్రమంలో జాతీయ ఓబీసీ ఉపాధ్యక్షులు ఏం జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు రసీదు భవన నిర్మాణ కార్మిక సంఘం అడ్డా అధ్యక్షులు ఎండి యూసుఫ్ బాలాజీ ఆరోగ్య రెడ్డి చంద్రయ్య తదితరులు పాల్గొన్నార

# అలరించిన వేమన శతక పద్య అవధానం

**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 1 :** శ్రీ గాయత్రి, శ్రీ లలితా సమేత, జ్ఞాన సరస్వతి ఆలయంలో నిర్వహించిన కవి సమ్మేళనం, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు వంశీ,పోతురాజుల వేమన శతక అవధానం ఆహూతులను అలరింపచేసాయి. ఆలయ నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో పి.వి.రమణమూర్తి పర్యవేక్షణలో జరిగిన కవి సమ్మేళనంలో పలువురు కవులు సామాజిక అంశాలు నేపథ్యంగా కవితలు,గేయాలు,పద్య రచనలను ఆలపించారు. సమాజంలో పెరుగుతున్న అశాంతి, హింస,చిన్నారులపై హత్యాచారాలు, పర్యావరణం, సంస్కృతి సంప్రదాయాలు, వర్తమాన రాజకీయాలు తదితర అంశాలపై రాసిన కవితలు ఆహూతులను ఆలోచింపచేసాయి. కవి సమ్మేళనంలో చిమ్మపూడి కళ్యాణశర్మ, పి.వి.యస్. మల్లికార్జున రావు, ఆర్వీ రమణమూర్తి, సత్య సాయిరాం, ఎన్.సి.హెచ్ శేషాచార్యులు, సోమరాజు శివరామ్ ప్రసాద్ (రామప్ప), మాదిరాజు మాలతి,అయ్యదేవర శేషగిరిరావు, బి.గీతాకుమారి, రమణారావు, మధుసూదన రాజు తదితరులు తమ కవితా పఠనం చేసారు.

# కెపిహెచ్బి కాలనీలో ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

### వేధింపుల కారణంగానే మృతి చెందిందని తల్లిదండ్రుల పిర్యాదు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 01, నవభూమి ప్రతినిధి:** కెపిహెచ్బి కాలనీలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలోని 3వ ఫేజ్‌లో నివాసం ఉంటున్న ఓ మహిళ కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకుంది. కాగా తమ కుమార్తె భర్త అత్తమామల వేధింపుల కారణంగానే మరణించిందని పోలీసులకు మృతురాలి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీమతి అన్నం లక్ష్మి, అన్నం రవీందర్ రెడ్డి, వీరు వరంగల్ జిల్లా ఖానాపురం గ్రామానికి చెందినవారు. వీరి కుమార్తె వివాహం 11.12.2020 న రజనీకాంత్ రెడ్డితో (29) జరిగింది. వివాహం తర్వాత ఆమెకు ఒక కుమారుడు జన్మించాడు, ప్రస్తుతం అతనికి మూడు సంవత్సరాలు. అయితే, వివాహం జరిగినప్పటి నుండి ఆమెకు భర్త రజనీకాంత్ రెడ్డి, అత్త మంజుల, మరిది శ్రీకాంత్ రెడ్డి నుండి మానసిక, శారీరక వేధింపులు ఎదురవుతున్నాయని, వీరి అనుచిత ప్రవర్తన కారణంగా ఆమె తీవ్ర మనస్తాపానికి గురైందన్నారు. ఈ వేధింపులను తట్టుకోలేక, మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటల ప్రాంతంలో, బాధితురాలు తన నివాసంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఘటనా స్థలంలో పోలీసులు మూడు పేజీల సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సూసైడ్ నోట్‌లో బాధితురాలు తన భర్త, అత్త, మరిదిని తన మృతికి కారణాలుగా పేర్కొంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతానికి కేసు దర్యాప్తులో ఉందన్నారు.

# సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన, కాంగ్రెస్ నాయకులు

### సిఎం చిత్ర పటానికి పాలాభిషేకం






**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 1:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చౌక దారుల దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానిక రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రమంతాశ్రీకారం చుడుతున్న సందర్బంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సూచనల మేరకు ఈ రోజు నియోజకవర్గం లోని 128 డివిజన్ అధ్యక్షులు పండరి రావు గారి ఆధ్వర్యంలో చింతల్ లోని ఓల్డ్ చింతల్, భగత్ సింగ్ నగర్, వల్లభాయ్ పటేల్ నగర్ చౌక దారుల దుకాణలలో పేద ప్రజల కోసం సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించి సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి శ్యామ్ గౌడ్, బల్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, బాబు, కమల, లక్ష్మి పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ప్రజల దాహాన్ని తీర్చడానికి

# ఎంతగానో దోహద పడుతాయి

■ **పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 01, (నవభూమి ప్రతినిధి) :** చలివేంద్రాలు ప్రజల దాహాన్ని తీర్చడానికి ఎంతో దోహద పడుతాయని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సుమిత్ర నగర్ లో చైతన్య నగర్ వినాయక యూత్ అసోసియేషన్ వారి ఆద్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం చల్లని మజ్జిగను కాలనీ వాసులకు, బాటసారులకు అందచేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసుకోవడం చాలా అభినందించదగ్గ విషయం అని అన్నారు. నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు ఎండలకు నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈ చలివేంద్రం దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. చలివేంద్రంను ఏర్పాటు చేయడం చాలా అభినందించదగ్గ విషయం అని అన్నారు. చలి వేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులను చైతన్య నగర్ వినాయక యూత్ అసోసియేషన్ వారిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, గణేష్ ముదిరాజ్, నాయి నేనీ చంద్రకాంత్ రావు, రాజు యాదవ్, హరినాథ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, యండి. ఇబ్రహీం, చంద్రమోహన్ సాగర్, ఎర్రలక్ష్మయ్య, నర్సయ్య, లింగయ్య, నరేష్, నర్సయ్య, బాలరాజు, నర్సింహ చారి, వేణు, కృష్ణం రాజు, యాదగిరి,నాగచారీ, శ్రీను, శ్యామ్ ప్రసాద్, విజయ్ కుమార్, కృష్ణ రావు, సంతోష్, వెంకటేష్, అనిల్ కుమార్, మల్లేష్, నవీన్ చారి, అనిల్ కుమార్, బాలకృష్ణ, లక్ష్మణ్, సాయి, సాయి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రభుత్వం హెచ్‌సియు

# భూములను కార్పోరేట్ సంస్థలకు అప్పగించడం సిగ్గు చేటు

■ **బిజెపి అధ్యక్షులు భిక్ష పతియాదవ్**






**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్:(నవభూమి ప్రతినిధి)** అంరతర్జాతీయంగా ఖ్యాతి గడించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పడం సిగ్గుచేటని రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఒక సరియైన పారిశ్రామిక పాలసీ లేకుండా ఆ భూముల్లో వన్యప్రాణులు లేవు అడవులు, చెరువులు లేవని ప్రజలందరినీ తప్పుదారి పట్టిస్తూ యూనివర్సిటీ కి సంబంధించిన భూములను తెలంగాణ ప్రభుత్వ సంస్థ అయిన అప్పజెప్పి వన్యప్రాణుల పైన జెసిబి లతో దాడులను చేయిస్తుంది. హెచ్ సియు తెలిపిన ప్రకారం, సర్వేనెంబర్ 25 లో దాదాపు 400 ఎకరాల భూమిని గుర్తించేందుకు రెవెన్యూ అధికారులు ఇప్పటి వరకు ఎటువంటి సర్వే నిర్వహించలేదని వెల్లడించింది. జూలై 2024లో విశ్వవిద్యాలయ ప్రాంగణంలో సర్వే జరిగిందన్న వార్తలను హెచ్ సియు డించింది. విశ్వవిద్యాలయం ప్రకటనలో ఇప్పటివరకు భూమి స్థలాకృతిపై ప్రాథమిక తనిఖీ మాత్రమే జరిగిందని స్పష్టం చేసింది. టిజిఐఐసో ఇటీవల హెచ్ సియుభూమి సరిహద్దులు నిర్ణయించబడ్డాయి అని ప్రకటించగా, మాత్రం దీనిని ఖండించింది. తమ భూసరిహద్దులు ఇప్పటివరకు అధికారికంగా గుర్తించలేదని, విశ్వవిద్యాలయానికి ఎటువంటి అధికారిక సమాచారం అందించలేదని ప్రకటించింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని ఎటువంటి అన్యాక్రాంతాలకు గురిచేయకుండా చూడాలని కోరింది. ప్రకారం, ఈ భూమి ట్రాన్స్‌ఫర్ కావాలంటే, అది పూర్తిగా విశ్వవిద్యాలయ కార్యనిర్వాహక మండలి ఆమోదంతో మాత్రమే జరగాలి. రాష్ట్రంలో ఇప్పటికే సరైన వర్షాలు లేక నీటి కరువు ఏర్పడిందని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో మనుషులతో పాటు పశుపక్షాధులకు గూడు లేకుండా పోతుందని సంబంధించిన భూములను కాపాడడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ తో ఈ కాంక్రీట్ జంగల్ లో ఉన్న పచ్చని పకృతిని కాపాడిన వారిమీ అవుదాం నిజాంపేట్ బిజెపి అధ్యక్షులు బి బిక్షపతి యాదవ్ అన్నారు.

# గ్రూప్-1సాధించిన ప్రమోద్ సాయి



**సత్తుపల్లి, నవభూమి ఏప్రిల్ 1 :** అమ్మకు తన కొడుకును సివిల్ సర్వెంట్ కావాలని కోరిక గ్రూప్1సాధించి అమ్మ కోరిక నెరవేర్చాడు ఆకొడుకు. ఎటువంటి కోచింగ్ తీసుకోకుండా ఎస్ టి కోటాలో పదవ ర్యాంకు సాధించాడు. సత్తుపల్లి పట్టణంలో విద్యాభ్యాసం చేసిన తాటి ప్రమోద్ సాయి గ్రూప్-1పోస్ట్ సాధించాడు. మండల పరిధిలో గల కాకర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్‌గా పని చేస్తున్న తాటి సుదర్శనమ్మ పెద్ద కుమారుడే ప్రమోద్ సాయి.రెండో కుమారుడు ప్రదీప్ చంద్ర.వీరి స్వగ్రామం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లోని తాటి సుబ్బన్న గూడెం. అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ మచ్చ నాగేశ్వరరావుకు మేనల్లుడు ప్రమోద్ చంద్ర ప్రాథమిక విద్యాభ్యాసం విద్యాభ్యాసం సత్తుపల్లి లోని వి.వి. విద్యాలయంలో కొనసాగింది. ఇంజనీరింగ్ విద్య హైదరాబాదు వి.యన్.ఆర్.విజ్ఞాన జ్యోతిలో పూర్తి చేసారు. తండ్రి తాటి రామచంద్రరావు పిల్లలు చిన్న వయసులో ఉన్నపుడే చనిపోవడంతో అమ్మ సంరక్షణలో పెరిగారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్-1ఫలితాలలో 464మార్కులు(హాల్ టికెట్ నెంబర్-240916327) సాధించాడు. రాష్ట్ర ర్యాంకు 317 కాగా యస్.టి. (ఆదివాసి కోయ )సామాజిక వర్గంలో జోన్-1లో 10వ ర్యాంకు సాధించారు. గ్రూప్-1పరీక్షలకు ఎటువంటి కోచింగ్ తీసుకోకుండా తాను ఇంటి వద్ద ఉండి చదివానన్నాడు.ఢిల్లీ లోని వాజిరం కోచింగ్ సెంటర్ లో ఐఏయస్.శిక్షణ తీసుకుంటున్న సమయంలో 2018లో ఏక్సిడెంట్ కారణంగా తీవ్ర గాయాలయ్యి 6సంవత్సరాల విలువైన కాలాన్ని ఆసుపత్రిలో వైద్య చికిత్స కారణంగా కోల్పోయానన్నారు. ఐనప్పటికీ ఆత్మ విశ్వాసం కోల్పోకుండా తనకు తాను ధైర్యం చెప్పుకుంటూ అమ్మ ప్రోత్సాహంతో చదివి మెయిన్స్‌కు క్వాలిఫై అయ్యానన్నారు.నేను సివిల్ సర్వెంట్ కావాలన్నది అమ్మ కల. గ్రూప్1సాధించి అమ్మ కలను నెరవేర్చానని ప్రమోద్ సాయి సంతోషం వ్యక్తం చేశాడు

# సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన ప్రోజీల్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్

**హైదరాబాద్ 01 ఏప్రిల్ (నవభూమి):** భారత్‌లో 2024 ఆర్థిక సంవత్సరంలో ఆదాయంపరంగా నాలుగో అతి పెద్ద సోలార్ ఈపీసీ కంపెనీ అయిన ప్రోజీల్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)కి సంబంధించి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. దీని ప్రకారం ఇష్యూ ద్వారా కంపెనీ రూ. 700 కోట్ల వరకు సమీకరించనుంది. ఒక్కో షేరు ముఖ విలువ రూ. 2గా ఉంటుంది.

ఆఫర్‌లో భాగంగా రూ. 350 కోట్ల వరకు విలువ చేసే షేర్లను కంపెనీ తాజాగా జారీ చేయనుంది. అలాగే రూ. 350 కోట్ల వరకు విలువ చేసే షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) కింద విక్రయించనుంది. ఇందులో ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్లు శోభిత్ బైజ్‌నాథ్ రాయ్ రూ. 168.5 కోట్ల వరకు, మనన్ హితేంద్రకుమార్ ఠక్కర్ రూ. 168.5 కోట్ల వరకు, ఇన్వెస్టర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్లయిన ఏఏఆర్ ఈఎం వెంచర్స్ రూ. 3 కోట్ల వరకు, భావేష్‌కుమార్ బచ్చుభాయ్ మెహతా రూ. 2 కోట్ల వరకు, జయ చంద్రకాంత్ గోగ్రి రూ. 6 కోట్ల వరకు, మనోజ్ మూల్‌జీ ఛేడా రూ. 2 కోట్ల వరకు విక్రయించనున్నారు. నికరంగా సమీకరించిన నిధులను దీర్ఘకాలిక నిర్వహణ మూలధన అవసరాలు, నిర్దిష్ట రుణాల చెల్లింపునకు సంబంధించి అనుబంధ సంస్థల్లో ఇన్వెస్ట్ చేయడం కోసం, ఇతరత్రా కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది. నువామా వెల్త్ మేనేజ్‌మెంట్, ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్ ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తాయి. కమర్షియల్, ఇండస్ట్రియల్ రంగాల కస్టమర్లకు టర్న్‌కీ ప్రాతిపదికన సౌర విద్యుత్ ప్రాజెక్టులకు సంబంధించి ఈపీసీ (ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్) సహా పునరుత్పాదక విద్యుత్ సొల్యూషన్స్‌ను ప్రోజీల్ గ్రీన్ ఎనర్జీ అందిస్తోంది. 2013లో ప్రారంభమైనప్పటి నుంచి 2024 సెప్టెంబర్ 30 వరకు దేశీయంగా 17 రాష్ట్రాలవ్యాప్తంగా, నేపాల్‌లో ఒక ప్రాంతంలో 125 క్లయింట్ల కోసం 783.98 సామర్థ్యంతో మొత్తం 182 సోలార్ పవర్ ప్రాజెక్టులను కంపెనీ విజయవంతంగా పూర్తి చేసింది. టోరెంట్ పవర్, ఏఎం గ్రీన్ ఎనర్జీ, జీహెచ్‌సీఎల్, అలెంబిక్, అసాహీ సాంగ్వాన్ కలర్స్, మార్క్ అలాయ్స్, అజయ్ కాస్ట్‌పిన్ ఇండస్ట్రీస్, పశుపతి కాస్ట్‌పిన్, ఏసీజీ అసోసియేటెడ్ క్యాప్సూల్స్ వంటి సంస్థలు ప్రోజీల్ గ్రీన్ ఎనర్జీకి ఈపీసీ క్లయింట్లుగా ఉన్నాయి. కంపెనీ ఆదాయాలు 81.77 శాతం వార్షిక వృద్ధితో 2022 ఆర్థిక సంవత్సరంలో రూ. 287.18 కోట్ల నుంచి 2024 ఆర్థిక సంవత్సరంలో రూ. 948.88 కోట్లకు చేరాయి. అలాగే లాభం 202.64 శాతం పెరిగి రూ. 10.07 కోట్ల నుంచి రూ. 92.24 కోట్లకు చేరింది. 2024 సెప్టెంబర్ 30తో ముగిసిన ఆర్థిక సంవత్సర ప్రథమార్ధంలో ఆదాయం రూ. 468.54 కోట్లుగా, లాభం రూ. 51.59 కోట్లుగా నమోదైంది.

# పైసల ఆట ఆడుతున్న 16 మందిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు



**టేకులపల్లి ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి :** ఊరి బయట చేలో పైసల ఆట ఆడుతున్న 16 మంది యువకులను మంగళవారం టాస్క్ ఫోర్స్, టేకులపల్లి పోలీసులు పట్టుకున్నట్లు టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపారు. వీరిలో టేకులపల్లి మండలానికి చెందిన మూడ్ పవన్, మూడ్ గణేష్, గుగులోత్ వెంకన్న, మూడ్ భాస్కర్, భూక్యా ద్వాలియా, గుగులోత్ భద్రు, బానోత్ సురేందర్, అంగోత్ తులసిరామ్, చాపల వెంకన్న, జూలూరుపాడుకు చెందిన తేజవత్ నర్సింహా, మస్తాన్, గొడుగు వీరబాబు, జంగం రాము, భూక్యా అజయ్, గూగులోతు గోపాల్, భాదవత్ శివ ఉన్నారని ఆయన పేర్కొన్నారు. వీరి నుంచి 60 వేల రూపాయలు, 9 మోటారు సైకిళ్ళు, ఒక కారును స్వాధీన పరుచుకొని, సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు

# హెచ్‌సియు భూములకు బదులు ప్రత్యామ్నాయంగా గాజులరామారం భూములను తీసుకోండి

- సిఎం రేవంత్ రెడ్డికి సిపిఐ సూచన
- అక్రమ అరెస్టు లు సరైంది కాద్







**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 1:(నవభూమి ప్రతినిధి)** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన 400ఎకరాల భూములను అభివృధి నిమ్మితం టిజీఐ ఐ సి కి కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించా డన్ని అన్ని ప్రధానప్రతిపక్షాలు,విద్యార్థి సంఘాలు, మేధావులు,పర్యావరణ వేత్తలు అభ్యంతరం తెలుపుతుంటే మొండిగా పోవడం ప్రజా పాలన అనిపించుకోదని అది ప్రజల్లో వ్యతిరేకత భావం ఏర్పడుతుందని కావున సిఎం గారు ఆ నిర్ణయాన్ని వెనక్కితీసుకొని ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని అన్నారు.

గచ్చిబౌలి,హైదరాబాద్ యూనివర్సిటీ ప్రాంతాలు ఇప్పటికే అభివృద్ధి చెందిన ప్రాంతాలని అభివృద్ధి ఒక్క ప్రాంతంలోనే కేంద్రీకృతం కాకుండా నగర వ్యాప్తంగా చేస్తామని సిఎం హామీలు ఇచ్చి నేడు ఆలా చెయ్యకుండా ఒక ప్రాంతానికే పరిమితం కావడం తగదని,కావున సిఎం రేవంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అది నేడు కబ్జాకారుల చేతిలో కబ్జాలకు గురై ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తుందని, కావున సీఎం రేవంత్ రెడ్డి గారు గాజులరామారంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని అభివృద్ధి పరచాలని సిపిఐ నియోజకవర్గ సమితి కార్యదర్శి ఉమామహేష్ డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులందరూ కలిసి ఈ ప్రాంత అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి కి గాజులరామారం లో ఉన్నటువంటి ప్రభుత్వ భూముల పైన అవగాహన తీసుకువచ్చి ఇక్కడి ప్రభుత్వ భూములలో పెట్టుబడులు పెట్టేలా చర్యలు తీసుకోవాలని అలా పెట్టుబడులు గాజులరామారం కి వస్తే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు అన్ని విధాలుగా లాభ పడతారని అన్నారు.

**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మడం అన్యాయం.సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లోని దాదాపు 400 ఎకరాల భూమిని చవక ధరకు ప్రవేటు వ్యక్తులకు అమ్మడం భారత కమ్యూనిస్ట్ పార్టీ పూర్తి వెతిరేకిస్తుంది అని ఈ విధానని ఖండిస్తున్నట్లు ఒక ప్రకటనలో వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకాని సీపీఐ పార్టీ పూర్తిగా వెతిరేకిస్తుంది. విద్యార్థులకు ఉపయోగపడే భూములను కాపాడవలసిన ప్రభుత్వం దానర్జినే ధ్యేయంగా ముందుకు వెళ్లాడా పై వారు మండిపడరు. ప్రకృతిని, మూగజీవులను కాపాడాలని వారు డిమైండు చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వెతిరేకంగా విధానని వెనకకు తీసుకోవాలని లేని పక్షం లో పేద ఎత్తున్న ఆందోళన నిర్వహిస్తాము అని హెచ్చరించారు.హెచ్ సి యు భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలి.

యూనివర్సిటీ భూముల రక్షణ కోసం పోరాడుతున్న వామపక్ష విద్యార్థి సంఘ నాయకులను సిపిఎం కార్యకర్తల అక్రమ అరెస్టులను ఖండించండి:

**సిపిఎం కుతుబుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద, సిపిఎం నాయకులపై పోలీసుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని

సిపిఎం కుతుబుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మంగళవారం షాపూర్ నగర్ సిపిఎం కార్యాలయంలో ప్రకటనలో తెలియజేశారు . హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్ సి యు గేటు ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలనికోరారు. గత కొన్ని రోజులుగా పోలీసులు సిపిఎం పార్టీ కార్యకర్తలను, నాయకులను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని అన్నారు. సిపిఎం కార్యకర్తలని టార్గెట్ గా చేసుకొని అక్రమ అరెస్టులు చేయడంలో అర్థం లేదన్నారు. పార్టీ పిలుపులు లేకున్నా కూడా అరెస్టులు చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు.రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని ఆయన విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని . 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థలను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకులను కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 2న సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల పరిధిలో రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు

# రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ మంత్రి వనమా ఫిర్యాదు

**కొత్తగూడెం ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** ఆరు గ్యారెంటీల ఇస్తానని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరం అక్కడే వనమా పాత్రికేయులతో మాట్లాడారు. 420 వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ఇచ్చిన వాగ్దాన నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల అసహ్యించుకుంటున్నారని వనమా ధ్వజమెత్తారు. హెచ్ సి యు భూములను అక్రమంగా అర్ధరాత్రి పూట బుల్డోజర్లతో ఖాళీ చేయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఆయన ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిరసనగా పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి, వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ రాజేంద్రప్రసాద్, జానీ, తాండ్ర శీను, కరాటే శీను పాల్గొన్నారు